


# పుట్టుమచ్చ

ఖాదర్ మొహియుద్దీన్

# పుట్టుమచ్చ

ఖాదర్ మొహియుద్దీన్

సాహితీమిత్రులు
Regd. No. 48/2012/IV విజయవాడ.

# తప్పదిక

పాడు మనసు తాను పడుకోదూ
నన్ను పడుకోనీయదూ!

ఆలోచనల దారాలు పట్టుకుని
అటు ఆకాశానికీ
ఇటు అగాధానికీ మధ్య
తిరునాళ్ళ చిన్నప్పట్లో
కొనుక్కున్న కోతిబొమ్మలా
అధోముఖంగా పైకెగబాకటం
ఊర్ధ్వముఖమై కిందికి దిగటం

గుండె చప్పుడుకే జ్ఞాపకాలన్నీ నిద్రలేవటం
కళ్ళలోంచి గేలాలు వదిలి
కలలమీద కసి తీర్చుకోవడం...

పరిసరాల్ని పరికించి చూస్తాను గదా

తడిచిన సున్నం కుప్పలో పొర్లి
నల్లకుక్కలా నడిచివస్తుంది వెన్నెల...

నరాల వూడల్ని దిగజార్చుకుని
ఏ వాంఛా వటవృక్షమో
మెదట్లో పెరుగుతుంది

వేళ్ళకాళ్ళను అది
గుండెల్లోకి దోపి
పిచ్చుక గూళ్ళను కడుతోంది
ఈ మనసు పాడుగానూ

నిద్దట్లో నైనా
ఆ బొటనవేలు చీకటం
మానదుగదా!

దూరాన, కొండల కవతలి తీరాన
కాలం తోలుకువస్తూన్న
కారులైట్ల కాంతిచ్ఛాయలు...

ఇంక లాభం లేదు
నా సామానంతా సర్దుకొని
ఈ బస్సైనా అందుకుంటాను మరి! ●

# పెదాల చితి

పాములా పాక్కుంటూ వచ్చి
ప్రశ్నార్థకంలా పడగ విప్పింది ఏకాంతం
విప్పిన డేగ రెక్కలలోంచి
అంతర్ధానమవుతూంది ఆకాశం
మేఘాల శవాల్ని
మౌనంగా మోసుకువెళుతూన్న గాలి
ఏ పండుటాకు కుత్తుకనో
మెత్తగా కత్తిరిస్తుంది
గోళ్ళు తెగిపోయిన వేళ్ళతో
పదునుని మీటుకుంటూన్న
ఒక బాధాపారవశ్యం
వలయాలు వలయాలై
రహస్యాలల్లోకి లాక్కెళ్ళి
నన్నొక నిశ్శబ్దాన్ని చేస్తుంది
అది, అది నా పాట
కాలం కళ్ళు తెరవక ముందు
లోకం కదలని ఒక వూహాలోలకం తప్ప
గుప్పెడు గుండెకాయలాంటి
దిగులు నిండిన శూన్యం తప్ప
మరేమీ కాకముందు
హృదయమై స్పందించిన ఆ పాట

మనిషీ అని మార్మోగి
దిక్కులలోంచి దద్దరిల్లి
పరితపించిన నా పాట –
కరిగి కరిగి పరమాణువై
పంచభూతాల గర్భపీఠం మీద పగిలి
ప్రళయమైరేగి,
అల్లకల్లోలమై
సుళ్ళూ, సుడిగుండాలై
చెలగి
చెలరేగి
లోయల్లోయలుగా
శిఖరాలు శిఖరాలుగా
అడవులు బీళ్ళు మైదానాలుగా
నదులు సెలయేళ్ళు సముద్రాలుగా
తోటలు తూనీగలు వసంతాలుగా
బ్రహ్మాండ గోళాలుగా
సాగి
స్తంభించి
ఆగి
ప్రజల్తోపాటు పరవళ్ళు తొక్కుతూ
ప్రపంచమై పరవశించిన నా పాట –
మట్టితో పుట్టి, మట్టితో పెరిగి
మట్టే సర్వస్వమై, మనిషి మస్తిష్కంలో

స్వేచ్ఛాసౌందర్యమై శోభించిన నా పాట –
ఊపిరి వటవృక్షానికి కాసిన
వెచ్చటి గుండెకాయలాంటి నా పాట –
అన్యాయమై, ఆకలీ కన్నీళ్ళ చివికి
పల్లవి పగుళ్ళనించి
నాదాల నెరదల్నించి
నెత్తుటి మెత్తదనంలా
ఆవేదనలా, ఆర్తనాదంలా
నలిగి నలుపెక్కిన ఆత్మారావంలా
వినిపిస్తూన్న నా పాట
పేర్చిన నా పెదాల చితి మీంచి
పచ్చటి మంటలా వెలుగుతుంది. ●

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Puttumachcha**

* * *